## 39,985 ప్రజాఫిర్యాదులను పరిష్కరించాం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ప్రజల నుంచి 32,796 దరఖాస్తులు స్వీకరించగా 30,985 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రీఓపెన్ అయిన 59 దరఖాసు_్తలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 1811 దరఖాస్తులను విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కారం చూపాలని కలెక్టరు ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలకు సంబంధించి గోస్పాడుమండలం బిసికాలనీకి చెందిన సుబ్బయ్య కాలు విరిగిందని ప్రభుత్వం తరపున మూడుచక్రాల బ్యాటరీ బండితో పాటు వికలాంగ పెన్షన్ మంజూరుచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. నందికొట్కూరు మండల కేంద్రానికి చెందిన ఎస్.మహబుబ్‌బీ జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామ పొలిమేరలో తనకు ఉన్న 5ఎకరాల పొలంలో మూడు ఎకరాలు కబ్జాచేసి పంటలు వేసుకుంటున్నారని, తన సమస్యను పరిష్కరించాలని కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. చాగలమర్రి మండలకేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ తనకు పక్షవాతంతో రెండు కాళ్లు పనిచేయలేదని, కుటుంబపోషణ ఇబ్బందిగా ఉన్నదున వికలాంగుల పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోగా తిరస్కరించారని, తనకు పెన్షన్ మంజూరుచేయాలని



దరఖాస్తు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఈ సమస్యలన్ని విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# వక్ఫ్ చట్ట సవరణ.. రద్దు చేయాలి..!




- కర్నూలు నగరంలో కదం తొక్కిన జాయింట్ యాక్షన్ కమిటీ
- సుమారు 5000 మందితో భారీ నిరసన కార్యక్రమం
- మద్దతు తెలిపిన వైఎస్సార్ సీపీ, కమ్యూనిస్టు పార్టీ

**వక్ఫ్ బోర్డ్ చట్టానికి చేసిన సవరణలు రద్దు చేయాలని కర్నూలు నగరంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు, జాయింట్ అక్షన్ కమిటీ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సంఘీభావంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. కర్నూలు నగరంలోని పాతబస్తీ పాత ఈద్గా, రాజ్ విహార్, నంద్యాల చెక్ పోస్టు నుండి దాదాపు 5వేల పైగా ముస్లిం సోదరులు వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మద్దతు పలికింది. కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ఇతర నాయకులు సిపిఎం నాయకులు అందరూ కలిసి ఈ ర్యాలీకి మద్దతు ఇచ్చారు.**





**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ముస్లిం లా బోర్డు పెద్దలు మాట్లాడుతూ. నరేంద్ర మోడీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శనాస్త్రాలు గుప్పించారు. తక్షణమే వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ ఆస్తులు మీవి,నావి కావు. అవి అన్నియు అల్లాహ్ ఆస్తులని తెలియజేశారు. అల్లా ఆస్తుల రక్షణ కోసం మనమందరం పోరాటానికి అవసరమైతే సిద్ధం అవ్వాలని నాయకులు పిలుపుని చ్చారు. ఈ పోరాటం ఈరోజు జరిగిన ర్యాలీతో ఆగదని దీన్ని కొనసాగించాలని నాయకులు కోరారు. బిజెపి ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కొత్త బిల్లులో రూపొందించారని తాము కాపాడు కుంటున్న 9 లక్షల ఎకరాల వక్ఫ్ భూములపై కన్నేసారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ బిల్లును రద్దు చేసేంతవరకు తాము పోరాటం చేస్తామని ముస్లిం మైనార్టీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులు చేపట్టిన మహా నిరసన ర్యాలీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి తో పాటు మైనార్టీ మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం పార్టీ మద్దతు..:**
వక్ఫ్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని కోరుతూ ముసలిం పర్సనల్లా బోర్డు పిలుపుమేరకు శాంతి యూ తంగా చేస్తున్న ర్యాలీకి సిపిఎం పార్టీ తన సంపూర్ణ మద్దతును తెలియజేసింది. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ ,టీ రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ కే రామకృష్ణ,డి అబ్దుల్ దేశాయ్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అని వారు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ గారు 2014 నుండి 2025 వరకు ముస్లింలకు వ్యతిరేకంగా అనేక రకాల చట్టాలను తీసుకొని వచ్చి హిందూ ముస్లింల మధ్య హిందూ క్రైస్తవుల మధ్య తగాదా పెట్టి తన రాజకీయ ప్రయోజనం కాపాడుకోవడం కోసం ఇటువంటి చట్టాలు తెస్తా ఉన్నారని పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేయడానికి ప్రజల సన్నద్ధం కావాలని వారు కోరారు .కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, మధ్యతరగతి ప్రజానికం తమ యొక్క సమస్యలపై గలం మెత్తి ఉవ్వోత్తున ఉద్యమలు, పోరాటాలు చేయాలని, దానికి సిపిఎం పార్టీ తమ వెంట ఉండి...

• వివరాలు 2లో

## ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

**–రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి టీజీ భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మం త్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోట పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాలో అపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత, రెండవ విడత మొత్తం 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. అరు నెలల్లోపు మొత ం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోట పంటను అధికంగా సాగుచేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృసిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్‌ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు అకర్శించేందుకు ఏపీ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటి ద్వారా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. పిఎంకెఎస్‌వై స్కీం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునేవారు ఏపీ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటి ద్వారా నేరుగా అప్లయి చేసుకునేలా నేరుగా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ఈసందర్భంగా తిరుపతి ఐఐటిలో ప్రధాన మంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ.2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత ్సవానికి రావాలని కేంద్రమంత్రిని ఆహ్వానించారు. ఫుడ్‌ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు.

## పోలీసు ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 110 ఫిర్యాదులు

**– జిల్లా ఎస్‌పి అధిరాజ్ సింగ్‌రాణా**



**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లాకేంద్రమైన నంద్యాల బొమ్మలసత్రం వద ్ద ఉన్న జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)కార్యక్రమంలో నంద్యాల ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా ఫిర్యాదు దారుల నుంచి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులలై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండ చూడాలన్నారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాల న్నారు. ఫిర్యాదులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. సంబంధిత అధికారులతో చట్టపరిధిలో సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబకలహాలు, అత్తింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు ఉన్నాయన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల లాగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుటామని జిల్లాఎస్‌పి తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ ప్రజల సమస్యలను.. ఓపిగ్గా వినాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) లో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి పోలీస్ శాఖ లో 1400, డిఆర్ఓ వద్ద 1100, ఏడి సర్వేయర్ వద్ద 540, డ్వామా పిడి వద్ద 50, హౌసింగ్ పిడి వద్ద 67, వ్యవసాయ శాఖ వద్ద 79, డిఎంహెచ్ఓ వద్ద 97 పెండింగ్ ఉన్నాయని, అలాగే కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఎక్కువ సంఖ్యలో అర్జీల ఆడిట్ పెండింగ్ ఉందని,



త్వరితగతిన వీటిని ఆడిట్ చేసి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రభుత్వ సేవలకు సంబంధించి సివిల్ సప్లైస్, అన్న క్యాంటీన్, రెవెన్యూ, సర్వే, వైద్యం, మైనింగ్ తదితర శాఖల మీద ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ (సిటిజన్ ఫీడ్ బ్యాక్) తీసుకుంటున్నారని, ఇందుకు సంబంధించి మొదటి సారి ఫిర్యాదు వచ్చినపుడు సంబంధిత వ్యక్తిని పిలిపించి మాట్లాడాలన్నారు.. రెండు సార్లు రిపీట్ ఐతే జాయింట్ కలెక్టర్, మూడు సార్లు అయితే జిల్లా కలెక్టర్ మాట్లాడతారన్నారు...సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఫీడ్ పై మండలాల వారీగా సమీక్షలు నిర్వహించి,.లోపాలు ఏవైనా ఉంటే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 25, కర్నూలు ఆర్డీఓ వద్ద 24, పత్తికొండ ఆర్డీఓ వద్ద 11, డిఆర్డిఏ పిడి వద్ద 6, సర్వే ఏడి వద్ద 4, అటవీశాఖ, సివిల్ సప్లైస్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# పట్టపగలే.. పాతకక్షలతో చెలరేగిన.. ఘర్షణ..!

- ఘర్షణలో వైసీపీ సానుభూతి పరుడు బోయ రంగడు మృతి
- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోట్ల హర్ష
- పోలీసుల వైపల్యమే హత్యకు కారణం - వైసీపీ ఆరోపణ

**కోడుమూరు మండలం పులకుర్తి .. గ్రామంలో ఒకే సామాజిక వర్గంలో తలెత్తిన విభేదాలు తారా స్థాయికి చేరి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో వైసీపీ సానుభూతి పరుడు బోయ నడిపి రంగడు (35) అనే వ్యక్తి ధారుణ హత్యకు గురయ్యాడు. ఈ విషయం ఆలస్యంగా.. వెలుగులోకి రావడంతో పులకుర్తి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.**



**కోడుమూరు,ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
పులుకుర్తి గ్రామంలో బోయ మునుస్వామి,బోయ వీరేష్,బోయ నడిపి రంగడు అనే వారి మధ్య గతంలో ఒక గ్రామ ఉత్సవ వేడుకలల్లో ఒకరిపై ఒకరు దూషించుకొన్నారు. ఆ తరువాత నుంచి వారి మధ్య తరుచూ వాగ్వివాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానిక గ్రామస్థుల కథనం. ఈ వివాదాలు చిలికి చిలికి గాలి వానలా మారి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణకు పాల్పడిన మునుస్వామి,నడిపి రంగడులపై ఇది వరకే పోలీసు స్టేషన్లలో పలు నేరాలపై కేసులున్నాయి. అయితే ఇటీవల కాలం నుంచి నడిపి రంగడు మాత్రం ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తటస్థంగా ఉంటున్నాడని గ్రామస్థులు తెలిపారు. అయితే వీరిద్దరి మధ్య ఉన్న పాత గొడవలపై ఈ నెల 26వ తేదిన గ్రామ పెద్దల సమక్షంలో రాజీ ప్రయత్నాలు జరిగాయి. దీనిని అదునుగా తీసుకున్న మునుస్వామి వారి బందు గణంతో ఘర్షణకు దిగేందుకే రాజీ సాకుతో పులకుర్తి గ్రామానికి చేరుకొని నడిపి రంగడులతో అంతా కలిసి రాజకీ ప్రయత్నాలు చేస్తుండగానే వారి మద్యంలో మళ్లీ గొడవలు పెట్టుకునేందుకు ప్రయత్నం చేశారు. వారి మధ్య మాట మాటలు పెరిగి ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో మునుసా ్వమి పన్నినా పథకం ద్వారా వారి అనుచరులతో కలిసి కర్రలు,కత్తులు తెచ్చుకొని నడిపి రంగడుతో దారికి దిగాడు. ఈ ఘర్షణ సంఘటనా అంతా గ్రామంలో పట్టపగలే ప్రజలంతా ఈ సంఘటనను చూస్తు ఉండగానే ఒకొరిపై ఒకరు దాడులు దిగారు. ఈ ఘర్షణలో నడిపి రంగడుపై కర్రలు,కత్తులతో దాడులు చేయడంతో అక్కడే కుప్పకూలి పోయ్యాడు. ఆ తరువాత మునుస్వామి అనుచర వర్గం అంతా అక్కడి నుంచి వెళ్లి పోయ్యారు. ఇది ఇలా ఉండగా ఈ ఘర్షణ జరిగిన తరువాత ఎవ్వరికి వారు అదే రోజు సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. వీరి ఫిర్యాదులపై స్థానిక పోలీసులు పులుకుర్తి గ్రామంలో జరిగిన ఘర్షణపై విచారణ చేపట్టారు. కాగా ఘర్షణలో తీవ్రంగా గాయాపడిన బోయ నడిపి రంగడుతో పాటు బందువులు కోడుమూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఘర్షణకు పాల్పడి రక్త గాయాలు చేశారని మునుస్వామిపై ఫిర్యాదు చేసి ఆ తరువాత చికిత్స కోసం ఆసుప్రతికి తీసుకెళ్లారు. అయితే రంగడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 28వ తేది తెల్లవారు జామున 3.00 గంటల సమయంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం హతుడు బోయ నడిపి రంగడు పోస ్ట మార్టం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసుల వైపల్యంతోనే నడిపి రంగడు హత్య :** పులుకుర్తి గ్రామంలో పట్టపగలే గొడవలకు దిగి హతమార్చిన నడిపి బోయ రంగడు హత్య పోలీసుల వైపల్యంతోనే జరిగిందని కోడుమూరు నియోజకవ వైసీపీ సమన్వయ కర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఉదయం ఆయన బాదిత కుటుంబాన్ని పరామర్శించేందుకు కోడుమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతంగా ఉన్న పులకుర్తి గ్రామంలో నేడు జరిగిన సంఘటనలు బాదకారమన్నారు. ఈ ఘర్షణకు పాల్పడిన నిందితులను వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## చికిత్స పొందుతూ.. ఇద్దరు మృతి

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి కౌలు రైతు సోమేశ్వరుడు ఈనెల 2వ తేదిన అప్పుల బాధతో జీరాలో గడ్డిమందు కలుపుకొని సోమేశ్వరుడు, తల్లి శివమ్మ, భార్య లావణ్య, కూతురు లిఖీత, కుమారుడు భరత్‌లు తాగిన సంఘటనలో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమేశ్వరుని కుమారుడు భరత్‌కుమార్ (9) ఈనెల 23న మరణించగా, భార్య లావణ్య (36) ఆదివారం మృతిచెందారు. లావణ్య మృతదేహానికి సోమవారం ఇస్కాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.




# వక్ఫ్ చట్ట సవరణ.. రద్దు చేయాలి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మీరు చేసే ఏ పోరాటానికైనా ఆందోళనకైనా ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని మీ వెంట నడుస్తామని వారు తెలియజేశారు. పార్టీ నగర కమిటీ సభ్యులు మహబూబ్ భాష , మహమూద్ , వివిధ శాఖ కార్యదర్శిలు యూనియన్ల నాయకులు కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మద్దతు : వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలనీ జరిగిన ర్యాలీకి సంఘీభావంగా మంచినీళ్ల పంపిణీ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ.. కర్నూల్ నగరంలో వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలనీ జరిగిన ర్యాలీకి సంఘీభావంగా రాజ్ విహార్ సెంటర్ నందు మంచినీళ్ల పంపిణీ కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రాఘవేంద్ర రంగప్ప నగేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చాలా దుర్మార్గంగా కార్పొరేట్లకు భూములకు కట్టబెట్టడానికి వక్ఫ్ చట్టం అడ్డుగా ఉందని దాన్ని మార్పు చేశారని తెలిపారు. వక్ఫ్ చట్టం ప్రకారం ఆస్తులు కాపాడే కమిటీలో నాన్ ముస్లిమ్స్ ని ప్రవేశపెట్టడం అలాగే ఏదైనా వివాదం వస్తే ఆ హస్తి ఎవరికి చెందుతుందో అధికారాన్ని కలెక్టర్ కి కట్టబెట్టడం ద్వారా వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ఎవరైనా మత స్వేచ్ఛను వాటికి సంబంధించిన ఆస్తులను కాపాడుకునే హక్కు వారికే ఉందని అలాంటి హక్కును ఈ ఈ చట్టం కాల రాసిందని తెలిపారు. ఒకవైపు చేస్తూ మరోవైపు వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన సాధకబాధకాలు చూసే బాధ్యత నుండి ముస్లిం లా బోర్డు హక్కులను నీరుగా అరుస్తుందని తెలిపారు. ఇంత దుర్మార్గమైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుంటే రాష్ట్రంలోని అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బీహార్ జెడియు ఎంపీలు మద్దతు తెలపకపోతే ఈ బిల్లు పార్లమెంటులో పాస్ అవ్వకుండా నిలిచేదని తెలిపారు. ఒకవైపు చంద్రబాబు నాయుడు నేనే ముస్లింల రక్షకుడిని అని చెప్పుకుంటూ మరోవైపు వారికి నష్టం జరిగే బిల్లుకు ఎంపీల చేత ఓట్లు వేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా రాజ్యసభలో మద్దతు ఇవ్వటాన్ని తప్పు పట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల ఆస్తులకు మైనార్టీలకు కార్మికులకు కష్టజీవులకు రక్షణ లేకుండా చేస్తుందని ఆరోపించారు. తక్షణమే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతంగా పెరుగుతాయని హెచ్చరించారు. మంచినీళ్ల ప్యాకెట్ల పంపిణీలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శులు హుస్సేన్ బాషా, అంజి నాయకులు హరికిషన్ రెడ్డి, రాజు విశ్వనాథ్ ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంయుక్త, జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, సహాయ కార్యదర్శి బి. ఆంజనేయులు నాయకులు మైథిలి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రింగురోడ్డుపై వేగవంతంగా కదులుతున్న సర్వే పనులు



**ఆత్మకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మున్సిపాలిటిని అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజ శేఖరరెడ్డి చొరవతో ఔటర్ రింగురోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మరో వారం రోజులో ఈ పనులు చేపట్టేందుకు మున్సిపల్ కమీషనర్ ఎల్.రమేష్‌బాబు ఆదేశాలతో మండల సర్వేర్ రాజశేఖర్‌తో కలసి సచివాలయ సిబ్బంది సోమవారం పట్టణంలోని కేజిరోడ్డు నుంచి తిక్కయ్యస్వామి దర్గా, గాందీపార్కు, రాజావీది మీదుగా సర్వేను కొనసాగించారు. ఈ రింగు రోడ్డు అభివృద్ధి పనులకు రూ.3కోట్లకుపైగా టెండరింగ్ పిలవడం జరిగింది. అతి త్వరలోనే ఈ పనులను ప్రారంభించపోతున్నట్లు సమాచారం. పట్టణ అభివృద్ధి కోసం ఎన్‌డిఏ ప్రభుత్వంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని మున్సిపల్ కార్యాలయం నూతన భవనం నిర్మించేందుకు రూ.4కోట్లు నిధులు మంజూరు చేయించిన్నట్లు సమాచారం. మొదటి విడతగా ఔటర్‌రింగ్ రోడ్డు పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. రోండో విడతలో మున్సిపల్ నూతన కార్యాలయ భవనంను నిర్మించేందుకు నిధులు కేటాయించిన్నప్పటికి ఈ పనులను కూడా అతి త్వరలోనే ప్రారంబిస్తున్నట్లు తెలసింది. పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయాల నిధులు కేటాయించి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు సహకారంతో పట్టణ అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేశారు. ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది సుదీర్, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణా ధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రందాలయంలోసమ్మర్ ఓరియంటేషన్ పోగ్రామ్

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 28,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల శాఖాగ్రందాలయంలో సమ్మర్ ఓరియెంటేషన్ పోగ్రామ్ ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాబమని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. సోమవారము విద్యార్థినీ విద్యార్థులకు పిల్లల బొమ్మల కథలు చదివించడము కథలను వినిపించడము జరిగిందన్నారు. ఈకార్యక్రమం లో రమేష్, భేల్‌తాజర్, రజియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభించిన ఎంఈఓ

**– పదవతరగతి మండల టాపర్లకు ఘన సన్మానం**

**వెలుగోడు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వెలుగోడు గ్రంధాలయ శాఖలో గ్రంధాలయ అధికారి సుమలత సుమలత ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమ్మర్ ఓరియంటేషన్ ప్రొగ్రామ్‌ను సోమవారం మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మర్ ఓరియంటేషన్ ప్రొగ్రామ్‌కు విద్యార్థులు గ్రంధాలయానికి హాజరయి గ్రంధాలయంలో కథలు చెప్పడం, కథలు చదవడం, పుస్తక సమీక్ష, డ్రాయింగ్, పేపర్ కటింగ్, జికే, క్యారమ్స్, చెస్ మొదలైనవి నేర్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరు చక్కగా నేర్చుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. తదుపరి 10వ తరగతి పరీక్షల యందు 596 మార్కులు సాధించి వెలుగోడు మండలంలో ప్రధమ స్థానం సాధించిన డిపాల్ పాఠశాల విద్యార్థి జె సాయిస్ఫూర్తిని, 591 మార్కులు సాధించి మండల ద్వితీయస్థానంలో నిలిచిన వెలుగోడు లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థి శరణ్యలకు మెమోంటో, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమం నందు లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఇమ్మానియేల్, డాక్టర్ జాకీర్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, అమీర్ హంజా, సయ్యద్, గ్రంధాలయ అధికారి సుమలత, గ్రంధాలయ పాఠకులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంకు మద్దత్తుగా న్యాయవాదులు విదులు బహిస్కరణ



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** ఉగ్రవాదుల నిర్మూలనకు బారత ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన నిర్ణయాలకు మద్దతుగా కోవెలకుంట్ల కోర్టు నందు న్యాయవాదులు విదులు బహిస్కరించి తమ సంఘీబావము ప్రకటించారు. సోమవారము కోర్టు సమయం కాగనే బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఓబులేసు,ఉపాధ్యాక్షులు దారా. శేఖరు, జనరల్ సెక్రటరీ రమేష్, ట్రెజర్ర్ చంద్రుడు, జాయింట్ సెక్రటరి వి.సుదాకరుల పిలుపు మేరకు లాయర్లు కోర్టు విదులు బహిస్కరించి తమ సంఘీబావాన్ని ప్రకటించారు. ఈ సందర్భముగా సీనియర్ న్యాయవాది జియల్ నరసింహాలు మాట్లాడుతూ కాశ్మీరుప్రహల్లామ్ టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28మందిన పొట్టన పెట్టుకున్నారని చెప్పారు. దానికి నిరసనగా బారత ప్రభుత్వం ఉగ్రవాదులపై తీసుకుంటున్నా చర్యలకు తాము సంఘీబావము తెలుపుతున్నామని చెప్పారు. అందులో బాగంగా ఒక రోజు కోర్టు విదులు బహిస్కరించి ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని చెప్పారు.ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తిరుపతయ్య, డిపశ్రీనివాసులు, నాగశేషులు, రాజశేఖరు,రమేష్‌లు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డికి ఆహ్వానపత్రికను అందజేసిన ఆర్యవైశ్యులు



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్28, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని కోవెల కుంట్ల పట్టణంలో గల శ్రీ వాసవి కన్యకాప రమేశ్వరిదేవి ఆలయం నందు మహాకుంభాభిషేక వజ్రోత్సవ వేడుకలు మే నెల 4వ తేది నుంచి 8వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్‌లో బీసీ రాజారెడ్డి కార్యాలయంలో అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి కోవెలకుంట్ల ఆర వ్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఆర వ్యవైశ్యలందరూ ఐకమత్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి మహాకుంభాభిషేక వజ్రోత్సవ వేడుకల్లో ఆర వ్యవైశ్యులందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్దలతో విజయవంతం చేయాలని బీసీ రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల మండిమర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇస్కాల ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పెండేకంటి నాగరాజు, గౌరవ సలహాదారుడు కాల్వ కార్తీక్, నాగయ్య, కర్నాటి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే నిలయాలు

**– నవోదయ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ హరికృష్ణ**

**ఆదోనిలీగల్, ఏప్రిల్28, ప్రభాతవార్త;** గ్రంథాలయాలు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే నిలయాలని నవోదయ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి సుజాత ఆధ్వర్యంలో సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం మొదటిరోజు సరస్వతి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులు ఉన్నందున విద్యార్థినీ, విద్యార్థులు ఈ వేసవి పునశ్చరణ కార్యక్రమం ద్వారా పుస్తకాలు చదవడం ద్వారా చక్కటి జీవన విలువలు నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయన్నారు. గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను వారు తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లలను వేసవి సెలవుల్లో పునశ్చరణ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, నరసింహులు, రమేష్, రిటైర్డ్ ఉద్యోగి శారమ్మ, రికార్డు అసిస్టెంట్ దేవేంద్ర, గాయత్రి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి...

**– సబ్‌కలెక్టర్‌కు విన్నవించిన నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి**



**ఆదోనిలీగల్, ఏప్రిల్28, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్‌లో ఉన్న ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి మోపిరి సూర్య ఎరుకల అన్నారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి మోపిరి సూర్య ఎరుకల మాట్లాడుతూ డివిజనలో ఉన్న ఎస్టీలకు కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, చట్టాలపై అవగాహన సదస్సు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. ఆదోని డివిజన్ పరిధిలో దాదాపు వెయ్యికి పైగా ఎస్టీ కుటుంబాలు ఉన్నాయన్నినరు. పందుల పెంపకం, చీపుర్లు బుట్టలు అల్లి అమ్ముకోవడం వంటిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వ్యాపారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి బుట్టలు, చీపుర్లు అమ్ముకునేవాళ్లు అయితే కొందరికి ఇప్పటివరకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, హెల్త్ కార్డు అంటే ఏమిటో కూడా తెలియదన్నారు. వారికి ఆధార్, రేషన్‌కార్డులను అందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విన్నవించారు. స్పందించిన సబ్‌కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## సమ్మర్ డిజిటల్ క్లాస్‌లు



**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:** పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ నంద్యాల జిల్లా సహ అధ్యక్షులు కె.సత్యప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 24వ తేది నుండి వేసవి సెలవులు ప్రారంభమవుట వలన విద్యార్థులు ఎండలల్లో తిరగకుండా నేర్చుకున్న విద్య మరచిపోకుండా ఉండుటకు సమ్మర్ క్యాంప్‌లో భాగంగా డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు వినడం, మాట్లాడడం, చదవడం, రాయడంలో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం కొరకు కథా కార్డులు, కొత్తగా కథలను రాయడం, చదవడం మొదలైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా గణితం, ఆంగ్లంలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నమన్నారు. తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ ఓరియేంటేషన్ పోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోండి



**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె శాఖ గంథ్రాలయం నందు సమ్మర్ ఓరియేంటేషన్‌లో భాగంగా 16 మంది ప్రియదర్శిని స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారని గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరాములు, నందవరం గణిత ఉపాధ్యాయులు ఏ.వి.ఎస్.గోవింద య్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపించి సమ్మర్ క్యాంప్‌లో అనేక రకాలైన సృజనాత్మకతతోపాటు జ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకునేలా ఉదయం 8గంటలకు తమ పిల్లలను గ్రంథాలయానికి చేరుకునేలా తల్లిదండ్రులను వారు కోరారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు ప్రతిరోజు సమ్మర్ ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**భద్రత సర్క్యులర్ అమలు చేయాలి**



**ఆత్మకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, భద్రత సర్క్యులర్ అమలు చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి ఎంఎం బాషా అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు డిపో నందు రిలేనిరాహారదీక్ష చేయడం జరిగింది. ఈ దీక్షలకు రిటైర్డ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షఫివుల్లా తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు డబుల్ డ్యూటి అమౌంట్ పెంచాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగులపై విదించే అక్రమ సస్పెన్స్, రిమూవల్స్ ఆపాలన్నారు. పారదర్శకమైన ట్రాన్స్‌ఫర్ పాలసిని అమలు చేయాలన్నారు. 4 సంవత్సరాలుగా ఆగిపోయిన అన్ని క్యాటగిరిలో ప్రమోషన్ల ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు ఆనారోగ్య సెలవులకు పూర్తి జీతం ఇవ్వాలన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్‌టిసి ప్రభుత్వం ద్వారా కొనాలన్నారు. ఉద్యోగులకు అవసరాన్ని బట్టీ ఈఓఎల్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు కలిముల్లా, రహంతుల్లా, గౌస్‌ఆజం, జైలాని, షపివుల్లా, హరినాద్‌రెడ్డి, కుమార్, బాష, గపూర్, మియా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం



**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ప్రజా రవాణా సమస్యల పై మంగళవారం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆర్.రవికిషోర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా డీఎం రవికిషోర్ మాట్లాడుతూ డిపో పరిధిలోని ఆయా రూట్లల్లో తిరిగే బస్సు సర్వీసుల పై సూచనలు, సలహాలు, ఫిర్యాదులు అందజేయాలని కోరారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతుందన్నారు. 9959225802 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని ఆయన సూచించారు.

## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్28,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ,మల్లికార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు,వేద,అగమ పండింతులు పాల్గోన్నారు.

## నిందితుల్ని కఠినంగా శిక్షించాలి



**హొళగుంద ఏప్రిల్28, ప్రభాతవార్త;** నిందితులను కఠినంగా శిక్షించాలని హొళగుంద మండలంలో ఎస్ డి పి ఐ పార్టీ పార్టీ నాయకులు అన్నారు ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించరు ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కే సలాం మాట్లాడుతూ ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎమ్మార్పీస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ హత్యకు గురి కావడం చాలా బాధాకరం అన్నారు దీనిని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తుందన్నారు ప్రశాంతంగా ఉన్నటువంటి ఆలూరు నియోజకవర్గం ఒక్కసారిగా ఉలిక్కి పడే విధంగా ఇంతటి దారుణమైన టువంటి హత్య జరగడం చాలా బాధాకరమైన విషయం దీనిని ఎస్డీపీఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది ఈ హత్య సంఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దోషులైన వారిని వెంటనే శిక్షించాలి అలాగే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఫ్యాక్షనిజం పాలుపడుతున్నటువంటి వారిపై నిఘా ఉంచి ఇలాంటి సంఘటనలో పునారోత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఎస్ డి పి ఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు పార్టీ కార్యవర్గ సభ్యులు బి ఫాజిల్, చికెన్ బక్షి, ఏం రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు

## పుష్కల్ అగ్రోటెక్ ప్రారంభంచైర్మన్ నందిగామ శ్రీనివాసరావు



**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 28ప్రభాతవార్త;** పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్లెట్ కంపెనీ ఎమ్మిగనూరు పట్టణంలో ఎద్దుల మార్కెట్ రోడ్డు నందు ప్రారంభించడం జరిగి నది. సోమవారం సి ఈ ఓ కె నరసింహారావు, చైర్మన్ నందిగామ శ్రీనివాసరావు మాట్లాడుతూ శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ లో ఒకటైన పుష్కల్ ఆగ్రో టెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ కంపెనీ ఎమ్మిగనూరులో ప్రారంభించడానికి రైతుల శ్రేయస్ కోసమేనని ఆయన అన్నారు. శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ గత 29 సం"రాలు గా నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు,ఆగ్రో కెమికల్స్ , అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూపు అని ఆయన అన్నారు. రైతులకు నూతన టెక్నాలజీ అవలంభించటలో ముందు ఉంటారని ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమములో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ బాబు వైస్ ప్రెసిడెంట్ శర్మ , జనరల్ మేనేజర్ కే. శివ సాగర్ బాబు, రీజినల్ మేనేజర్ ,రవీంద్ర శెట్టి అయ్య స్వామి, బి టి రామానాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ డే



**కర్నూలు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ డే సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం ప్రొఫెసర్ డా. కె అరుణ, కో ఆర్డినేటర్, ఐపిఆర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను అనంతపురం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు, పెటెంట్ డ్రాఫ్టింగ్ అండ్ ఛాలెంజర్స్ ఇన్ లైఫ్ టాపిక్ మీద వారు పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** సిఎం సహాయక నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం టిడిపి నాయకులు భార్గవ్‌రాం బాధిత కుటుంబాలకు పంపిణి చేశారు. ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మిద్దె ఇస్మాయిల్‌కు రూ.1.40లక్షలు, బాచిపల్లె గ్రామానికి చెందిన దేవమ్మకు రూ.2.75 లక్షల చెక్కులను అందించారు. సిఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రాం దంపతులకు, సిఎం నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కమిటి ఎన్నిక

**జిల్లా కార్యదర్శిగా కొప్పరపు రవిప్రసాద్ ఎంపిక**



**ఆత్మకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు అందరు సేవా దృక్పథం లో, అన్ని రంగాలలో ఎల్లప్పుడు ముందుండాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బింగిమల్ల శ్యాంసుందర్, గౌరవ అధ్యక్షులు ఖండే శ్యాంసుదర్‌లాల్, నందికొట్కూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్య నారాయణ, బొగ్గరపు జనార్దన్, ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరహరి సత్య నారాయణలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనం నందు నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శిగా కొప్పరపు రవిప్రసాద్, ఉపాధ్యాక్షులుగా కొత్త శ్రీరామచంద్రమూర్తి, దొంతు నరేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆత్మకూరు మండల సంఘం అధ్యక్షులుగా శేగు కిరణ్‌కుమార్, వర్కింగ్ కమిటి అధ్యక్షులు దొంతు నరేష్, ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ సత్యనారాయణ, కోశాధికారిగా దొంతు సురేష్‌లు ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నుకోబడిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువకులు పాల్గొని విజయవంతం చేశారు. ఆర్యవైశ్యులందరు ఒకే తాటిపై ఉండి ఎటువంటి సమస్యల నైనా ఎదుర్కొగలమని ఉద్ఘాటించారు.

## యాగంటిలో ప్రముఖ దర్శకుడు సుకుమార్ పూజలు

**– దేవస్థానానికి రూ.25వేలు విరాళం**



**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:** ప్రముఖ తెలుగు చలనచిత్ర దర్శకుడు సుకుమార్ సోమవారం బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 4గంటలకు వచ్చిన ఆయన గర్భాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేవస్తానం అభివృద్ధికి రూ.25వేలు ఆలయ సిబ్బందికి అందజేశారు. గతంలో ఆయన అల్లు అర్జున్ హీరో నటించి విడుదలైన విజయభేరి మోగించిన పుష్ప2 సినిమా చిత్రీకరణలో భాగంగా యాగంటికి వచ్చారు. ప్రస్తుతం పుష్ప3 సినిమా చిత్రీకరణ నేపథ్యంలో యాగంటికి రావడం విశేషం. సుకుమార్ ఒక్కరే యాగంటి రావడం వెనుక పుష్ప3 షూటింగ్ ఏర్పాట్ల విషయంలో వచ్చారా గతంలో తీసిన పుష్ప1,2 విజయవంతమైన నేపథ్యంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారా అన్నది తెలియరావడంలేదు. దర్శకుడు సుకుమార్ యాగంటికి వచ్చిన విషయం తెలిసిన వెంటనే ఆయన అభిమానులు ఆయనను కలిసి సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

## చిప్పగిరి లక్ష్మినారాయణ దారుణ హత్యకు గురికావడం చాల బాధకరం



**ఆళ్లగడ్డ, ఏ ప్రిల్ 28, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చిప్పగిరి లక్ష్మినారాయణ దారుణ హత్యకు గురికావడం చాల బాధకరమని నంద్యాల జిల్లా డిసిసి లక్ష్మినరసింహా, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బరుగొడ్ల వుశేన్ బాషాలు తెలిపారు. సోమవారం చిప్పగిరి లక్ష్మినారాయణ భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు చిప్పగిరి లక్ష్మినారాయణ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తపల్లెలో మన్యం భూముల కౌలు పాట రూ.5.6 లక్షల ఆదాయం

**కొత్తపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



కొత్తపల్లె తాండవ మల్లేశ్వరస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల మన్యం భూముల కౌలు వేలం పాటలో రూ.5.6 లక్షల ఆదాయం వచ్చిన ఆలయ ఈఓ కార్తీక్ తెలిపారు. సోమవారం రెండు ఆలయాల మాన్యం భూమి 58 ఎకరాలు వేలం పాట నిర్వహించగా రూ.5.6 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు.

# శ్రీ అరుణ భారతి ఆధ్వర్యంలో మిమిక్రీ నాట్య ప్రదర్శనలు

- మే 2న ప్రముఖ మిమిక్రీ కళాకారుడు జితేంద్ర గారితో మిమిక్రీ ప్రదర్శన
- నటరాజా నృత్య కళామందిర్ వారిచే కూచిపూడి భరతనాట్యం జానపద నృత్యాలు
- కళాకారులను ఆదరించి ప్రోత్సహించడమే అరుణ భారతి లక్ష్యం – బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:** శ్రీ అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మే 2వ తేదిన మిమిక్రీ, నృత్య ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు ఆ సంస్థ అధ్యక్షులు, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. సోమవారం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మే 2వ తేదిన బనగానపల్లె పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ ప్రదర్శన, కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, సినిమా డబ్బింగ్ ఆర్టిస్ట్ ఎం.జితేంద్ర ఇప్పటికే 4వేలకు పైగా మిమిక్రీ ప్రదర్శనలు ఇచ్చారని ఆయనతో బనగానపల్లెలో ప్రత్యేకంగా మిమిక్రీ ప్రదర్శన చేస్తున్నమన్నారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు హోల్డర్, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన షేక్ కరీముల్లా నటరాజా నృత్య కళామందిర్ వారిచే కూడిపూడి నాట్యం, భరత నాట్యం, జానపద నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2వ తేది బుధవారం సాయంత్రం 6.30గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని బనగానపల్లె పట్టణ ప్రజలందరూ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కవులు, కళాకారులను ఆదరించి ప్రోత్సహించడమే అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ లక్ష్యమని చెప్పారు. గతంలో అరుణభారతి ఆధ్వర్యంలో ఎన్నో సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి కవులు, కళాకారులను సత్కరించి ఆర్థిక సహాయం అందజేసి వారికి చేయూతనివ్వడం జరిగిందన్నారు. ప్రజలు కూడా అరుణభారతి సంస ్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను ఎంతో ఆదరించి అభిమానించారన్నారు. భవిష్యత్తులో కూడా అరుణ భారతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అరుణభారతి కార్యక్రమాలకు ప్రజలందరూ స్వచ్ఛందంగా హాజరుకావాలని ఆయన కోరారు.



# డిసిసిబి చైర్మన్‌గా డి విష్ణువర్ధన్ రెడ్డి



**కర్నూల్ హాస్పిటల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఈరోజు డిసిబి చైర్మన్గా ది విష్ణువర్ధన్ రెడ్డిని ప్రకటించడం సంతోషకరమని విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సేవలకు గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విష్ణువర్ధన్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గా నియమించారు ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది కోడుమూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కొన్నేళ్లుగా టిడిపిలో కొనసాగుతున్నారు ఈ డిసిసిబి చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోడుమూరు నియోజకవర్గం ప్రజలు తన నేతకు కీలక నామినేటెడ్ పదవులు పంచడంలో ఆయన ఆయన చేసిన కృషికి తగిన ఫలితం అని కోడుమూరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# పగిడ్యాలలో పాఠశాల విద్యార్థులకు వేసవి పునశ్చరణ కార్యక్రమం ప్రారంభము

– గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ



**పగిడ్యాల, ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** పగిడ్యాలలో పాఠశాల విద్యార్థులకు వేసవి పునశ్చరణ కార్యక్రమం గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేటి నుండి మే 6వతేదీవరకు నిర్వహించడం జరుగుతుందనీ గ్రంథాలయ అధికారిణి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చందమామ కథలు అనే కథలతో " రాజు – ప్రజలు " అనే కథను విద్యార్థులచేత చదివించి దాని భావము గ్రంథాలయ అధికారిణి వివరించారు. అనంతరం విద్యార్థులు క్యారమ్స్ ఆడుకున్నారు. ఇంగ్లీషు గ్రామరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ బిస్కెట్లు అందజేశారు.

# తాగునీటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి



**నందరవరం , ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండలంలోని అన్నిగ్రామాల్లో తాగునీటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సోమవారం సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ముగతి లక్ష్మీదేవమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ పుల్లయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయాశాఖల అధికారులు చేసిన అభివృద్ధి చేపట్టబోయే పనులను సభకు చదివి వినిపించారు. బాల్య వివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగలదిన్నె ఎంపిటిసి అతావుల్లా అధికారులను కోరారు. ఉపాధి హామి చేపట్టె పనులు తోట సాగు, గృహనిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పొనకలదిన్నె ఎంపిటిసి జయపాల్‌రెడ్డి సభకు తెలిపారు. ముగతిలో బోయ రంగన్న అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి భార్యతకు తక్షణమే ఫించను ఇవ్వాలని అధికారులను కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అన్ని గ్రామాలో ప్రజలకు నీటి సరఫరా చేసేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ అగ్నేసమ్మ, డిప్యూటి తహశీల్దార్ శశి శేఖర్‌రావు, గ్రామీణ విస్తరణాధికారి సందీప్, డా.శ్రీలేఖ, ఏఈలు నరసింహులు, నాగేంద్ర, ఏపీఓ శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ వేస్ట్‌ను ఎక్కడపడితే వేస్తున్న హాస్పటల్స్‌పై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రైవేట్ హాస్పటల్ నిర్వాహకులు మరియు ఆర్.ఎం.పి.డాక్టర్లు వాడిన మెడికల్ వేస్ట్‌ను ఎక్కడ పడితే అక్కడ పారవేస్తున్నారని వాటిని తొలగించే సమయంలో చేతులకు గాయాలు అవుతున్నాయని పారిశుద్ధ కార్మికులు తీవ్ర అంధోళనలు వ్యక్తం చేస్తున్నారు. హాస్పటల్‌లో వాడిన సిరంజీలు,నీడిల్స్, బ్యాండేజీలు వివధ రకాల వస్తువులను చెత్తబండిలో వేయకుండా చెత్తకుండీలలో వేస్తున్నారని దీంతో వాటిని తొలగించడంలో మ భాధలు వర్ణణాతీతమనని కార్మికులు వాపోతున్నారు. కావున ప్రభుత్వ అధికారులు స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ కార్మికులు డిమండ్ చేశారు.

# ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి



**నందికొట్కూరు, ఏప్రిల్ 28.ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం ఉపాది హామీ పనులు జరగుతున్న ప్రాంతాలలో పర్యటించి కూలీల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పనులు చేసి అయిదు వారాలైన వారి ఖాతాలలో డబ్బులు జమకాలేదని దీంతో వారి భాధలు వర్ణణాతీతం అన్నారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న జంగంపాడు గ్రామస్తులకు పనులు పెట్టాలని,పనులు జరిగే చోట కనీస వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, ఉపాధి మేటీలు నాగరాజు,శ్రావణి,సువర్ణ,శంకఱనాయక్,రాజు,ఏసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భాధ్యతమైన వైవాహిక జీవతానికి తొలిమెట్టు సరైన వయస్సులో వివాహం



**పత్తికొండ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** భాధ్యతమైన వైవాహిక జీవితానికి తొలిమెట్టు సరైన సమయంలో వివాహాలు జరగాలని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు అన్నారు. సోమవారం పత్తికొండలో కో–లోకటెడ్ ప్రాథమిక ఆరోగ్యం పరిధిలోని బుడగ జంగాల కాలనీలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని నోడల్ అధికార్ డా.రఘు సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించరు. అమ్మాయికి 18,అబ్బాయికి 21 ఏళ్ళు నిండనిదే బాల్య వివాహాలు చేయరాదని, ఆడే పాడే చదువుకునే వయస్సులో పెళ్ళిళ్ళు చేస్తే తల్లి శారీరక,మానసిక,ఆనారోగ్యంతో భాధపడే అవకాశాలు ఉంటాయని, అంతే కాక గర్భస్రావం, పుట్టబోయే బిడ్డలు చనిపోయి పుట్టడం, తక్కువ బరుపుతో జన్మించడం, రక్తహీనత,కష్టమైన కాన్పులు వంటి సమస్యలు వస్తాయని కావున బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ఆయన వివరిస్తు బాల్య వివాహలను ప్రోత్సాహించిన, తల్లిదండ్రులు కార్యక్రమంలో పురోహితులపై చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహలు జరుగుతున్నట్లు ఎవరైన హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యధికరి సుజాత, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, శ్రీకళ, ఆష వర్కర్లు, ప్రొజెక్టనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు




**నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరుతు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోషియేసన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గత కొద్ది రోజులుగా వివిధ రూపాలలో ఆర్టీసీ ఉద్యోగులు ఆంధోళనలు చేశారు. సోమవారం ఆసోషియేసన్ ఆదేశాలతో స్తానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సంధర్భంగా యూనియన్ నాయకులు పి.సుధాకర్, వై.డి.ఆర్.స్వామి మాట్లాడుతు 2019 సర్కూలర్‌ను యధావిధిగా అమలు చేయాలి,మహిళా ఉద్యోగులకు సి.సి.ఐ,లీవులను అమలు చేయాలి,గవర్నమెంట్ సిక్ చేసిన కాలానికి జీతాలు ఇవ్వాలి, అన్ని శాఖలలో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి తదితర డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. ఎం.రామస్వామి, డి.ఎ.రజాక్, డి.శేఖర్,కె.రవీంద్రకుమార్ రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గోన్నారు.

# ప్రజలు వేసవి కాలం జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా నోడల్ అధికారి డా.రఘు

**దేవనకొండ, ఏప్రిల్28, ప్రభాతవార్త;** ప్రజలు వేసవి కాలం జాగ్రత్తలు పాటించాలని జిల్లా నోడల్ అధికారి డా.రఘు సూచించారు. మండలంలోని తెర్నెకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఈదులదేవరబండ గ్రామంలో నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో వడదెబ్బ నివారణ చర్యల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలు ఉదయం 11 గంటల్లోపు తమ పనులు ముగించుకుని నీడ గల ప్రాంతంలో ఉండాలన్నారు. తప్పనిసరిగా బయట ఎండలో వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా తలపై టవాలును పెట్టుకుని, కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. వెంట నీటి బాటిల్‌ను తీసుకెళ్లాలని, గంట గంటకు నీరు తాగాలన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వేళ వడదెబ్బ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స అందించాలన్ననరు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్లు, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు సుంకన్న, ఆశా కార్యకర్తలు, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# నీట్ పరీక్షలకు పకడ్డందీ ఏర్పాట్లు చేయండి

– జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా



**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**

వచ్చేనెల 4న జరిగే నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండు సమీపంలోఉన్న గవర్నమెంటు కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తదితర కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలకు 1172 మంది హాజరవుతున్న నేపథ్యంలో అన్ని రకాల మౌలికసదుపాయాలు కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. ఉదయం 11గంటల నుంచే విద్యార్థులను పరీక్షాకేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎపి ఎస్పీడిసిఎల్ అధికారులను కలెక్టరు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని డిఎంఅండ్‌హెచ్ఓను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలతో పాటు పరిసర ప్రాతాల్లో పారిశుద్ధ్యచర్యలు, త్రాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన బెంచులు ఏర్పాటుచేయాలని డిఇఓకు సూచించారు. అదేవిధంగా పరీక్షాకేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లు, పోలీసు అధికారులను కలెక్టరు ఆదేశించారు.

# వ్యవసాయశాఖ కబంధ హస్తాల నుంచి ఉద్యానశాఖను కాపాడాలి

– గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి



**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**

వ్యవసాయశాఖ కబంధ హస్తాల నుంచి ఉద్యానశాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాబ్‌చార్టు ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని, కార్యచరణలో భాగంగా సోమవారం నిరసన తెలియజేస్తూ జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయశాఖ సామాజిక మాధ్యమాల నుంచి వైదొలిగిందన్నారు. ఎపి హార్టికల్చర్ జెఏసి సమావేశంలో జెఏసి నేతలు మాట్లాడుతూ పేరుకు తాము ఉద్యాన సహాయకులమైనప్పటికి తమపై పెత్తనమంతా వ్యవసాయశాఖ అధికారులదేనన్నారు. తమకు వ్యవసాయశాఖ పనులను అప్పగించడంతో ఉద్యానరైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించకలేకపోతున్నామని తెలిపారు. ఆరేళ్లుగా ఎటువంటి పదోన్నతులు, బదిలీలు లేవని, అధిక ఒత్తిడికి గురవుతూ ఉద్యాన సహాయకుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వానికి తమ గోడును వినిపించుకున్నామన్నారు. కావున రాష్ట్రముఖ్యమంత్రి ఉద్యాన సహాయకులను మాతృశాఖలో విలీనం చేయాలని వారు కోరారు.

# ప్రశాంతంగా వేలం పాటలు..

- దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంకు చెందిన 142 ఎకరాల కౌలుకు వేలం
- దేవస్థానానికి రూ.37,14,000 ఆదాయం



**గడివేముల, ఏప్రిల్28, ప్రభాతవార్త;** స్థానిక శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 142 ఎకరాల భూముల కౌలుకు సోమవారం ఆలయ ప్రాంగణంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్, వెలుగోడు ఈ.వో.వి.జనార్ధన్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేలం పాటల్లో పాటదారులు అధిక మొత్తానికి కౌలు చేసేందుకు పాట పాడి దక్కించుకున్నారని చెప్పారు. మొత్తం రూ.37,14,000 ఆదాయం వేలం పాటల ద్వారా వచ్చిందన్నారు. గతేడాది కంటే ఈ యేడాది రూ.12,53,300 ఆదాయం పెరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ నాగార్జునరెడ్డి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



**రుద్రవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఈనెల 28నుంచి జూన్ 6వరకు ప్రభుత్వ ఆదేశానుసారం రుద్రవరం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సౌరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర ్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను బయట ఎండలో తిరగనివ్వకుండ గ్రంథాలయానికి పంపాలని కోరారు. నీతికథలో బోధించడం, డ్రాయింగ్ ద్వారా దాగియున్న సృజనాత్మకతను వెలికి తీయడం, క్యారమ్‌బోర్డు, చదరంగం ఆటలతో పాటు జనరల్‌నాలెడ్జ్‌కి సంబంధించి క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు నిర్వహిస్తామనా న్రరు. పిల్లలను గ్రంథాలయానికి పంపి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సౌరెడ్డి కోరుతున్నారు.

# మేనిఫెస్టో హామిల అమలుపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం



**కర్నూలు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** సిపిఎస్/జిపిఎస్ విధానాన్ని సమీక్షించి అమోదయోగ్యమైన పరిష్కారం చూపు తామని మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామని ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తామని, బకాయిల చెల్లింపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మేనిఫెస్టోలో హామి ఇచ్చిన ప్రభుత్వం అచరణలో మాత్రం చిత్తశుద్ధి చేపడం లేదని ఎస్టీయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి అరోపించారు. ఎస్టీయు కర్నూలు జిల్లా ప్రధాన కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన ఎస్టీయ భవన్‌లో నిర్వహించడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార యదర్శి మాట్లాడుతూ 12 పీఆర్సీ ఇప్పటికే 22 నెలలు అలస్యమైనందున వెంటనే పిఆర్సీ కమిటీ నియమించాలని, 30 శాతం మధ్యంత భృతి ప్రకటించాలని ఆర్థిక బకాయిల చెల్లింపుకు ప్రభుత్వం రోడ్డుమ్యాప్ ప్రకటించాలని కోరారు. జీవో 117 రద్దుచేసి కొత్త పాఠశాలల విధానాన్ని అమలుచేసేటప్పుడు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి సిహెచ్ తిమ్మన్న మాట్లాడుతూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. 1998, 2008 డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులు 62 సంవత ్సరాల పదవి వీరమణ వయుస్సు, ఉద్యోగ భద్రత, ఒకరోజు గ్యాప్‌తో పునర్వినియామకం చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు, సి రమేష్, షఫి, రాష్ట్ర నాయకులు వీర చంద్రయాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మండలశాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలి



**ఆదోని అర్బన్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త**

ఆదోని డివిజన్‌లో ఉన్న ఎస్టిలకు కనీస గుర్తింపు కార్డులు లేవని కావున ప్రభుత్వం ప్రత్యేక ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజనల్ ఇంచార్జ్ మోపిరి సూర్య ఎరుకుల అన్నారు. సోమవారం ఎన్‌టిఎఫ్ ఆద్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందుల పెంపకం,చీపుర్లు,బుట్టలు అల్లి అమ్ముకుంటూ జీవిస్తున్నారన్నారు. వ్యాపారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి బుట్టలు, చీపుర్లు అమ్ముకునేవాళ్లని అయితే కొందరికి ఇప్పటివరకు ఆధార్,రేషన్,హెల్త్ కార్డులు అంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని కావున ప్రభుత్వం ప్రత్యేకంగా ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేసి వారు గుర్తింపు కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎస్టి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

# ఊసరవెల్లి రఘురామ.. సిపిఎంకు క్షమాణలు చెప్పాలి

– సిపిఎం మండల కన్వీనర్



**పగిడ్యాల, ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు సిపిఎం నాయకుడిపై చేసిన వ్యాఖ్యలకు బెషరత్‌గా పార్టీకి క్షమాపణ చెప్పాలనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కిర్‌సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం పగిడ్యాలలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కిర్‌సాహెబ్, సిపిఎం నాయకురాలు గంధం హుశేనమ్మ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో 40యేళ్లకాపురం ఉంటున్న 80పేదకుంటుంబాల ఇల్లను అధికార మదంతో రఘురామ కృష్ణంరాజు కూల్చివేయించారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులను పరమార్శించి నెల రోజుల్లోపు వారికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేసిన సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావును అసభ్యంగా దూషించడం అయన అహంకారానికి నిదర్శన మన్నారు. రాజకీయాలను వ్యాపారంచేసుకుని ఎన్నికల్లో పార్టీమార్చే ఊసరవెల్లి రాఘురామకృష్ణంరాజు సిపిఎంను విమర్శించే నైతికహక్కులేదన్నారు. వ్యాపారం పేరుతో బ్యాంకుల నుంచి రూ.కోట్లుతీసుకుని వాటిని దివాలా తీయించిన రఘురామకృష్ణంరాజు పేదల ఇల్లను కూల్చి ఆస్థలాన్ని కబ్జాచేసేందుకు ప్రయత్నించాడనీ విమర్శించారు. ఈ చర్యలను సిపిఎం అడ్డుకోవడంతో భూస్వామ్య అహంకారంతో తలకెక్కి ఉప సభాపతి అనే విషయం మరిచి మాట్లాడటం కనీసం నైతిక విలువలు లేని ఇలాంటి వ్యక్తికి పదువులు ఇచ్చిన కూటమి నేతలు ఆయన నోటని అదుపులో ఉంచాలనీ డిమాండ్ చేశారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు బేషరతుగా సిపిఎం పార్టీకి క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాగన్న, భాష, పక్కిరయ్య, పుల్లన్న, నరసింహులు ,మహేష్, సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# దేవర మహోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**నందవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో జరగబోయే దేవర మహోత ్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నందవరం ఎస్ఐ కేశవ అన్నారు. సోమవారం గ్రామ పెద్దలను ఇరుపార్టీ నాయకులను పోలీస్‌స్టేషన్ అవరణలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వచ్చేనెల మే 6, 7 తేదిల్లో దేవర మహోత ్సవాన్ని ఎటువంటి అటంకం లేకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఇరువర్గాల మధ్య గ్రామంలో ఏదైనా సమస్యలున్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, వైసీపీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖజాన మరియు లెక్కల శాఖ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజాన మరియు లెక్కల శాఖ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు సోమవారం విజయవాడలోని తుమ్మపల్లి కళాక్షేత్రం నందు జరిగాయి. రాష్ట్ర కార్యవర్గాన్ని ఆ శాఖ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఖాజాన కార్యాలయం కర్నూలు నందు ఎస్టీఓగా పనిచేయుచున్న పలనాటి సుధీర్‌కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎను న్నికోబడ్డారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా జి రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజ్‌కుమార్‌ను ఎను న్నకున్నారు. రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల సందర్భంగా కర్నూలు అధ్యక్ష కార్యదర్శులు జె శ్రీనివాసులు, ఏ వేణుగోపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కర్నూలు జిల్లా ఖజానశాఖ సిబ్బంది పాల్గొన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రాంమోహన్‌రావు హాజరయి నూతనంగా ఎన్నుకోబడ్డ రాష్ట్ర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం

**చాగలమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** చాగలమర్రి గ్రంథాలయంలో చిన్నపిల్లల కోసం సమ మ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిసు ్తన్నట్లు గ్రంథాలయాధికారి సోమవారం తెలిపారు. వేసవి సెలవుల్లో పిల్లలను గ్రంథాలయానికి పంపితే పుసక్తపఠనం అలవడుతుందన్నారు. గ్రంథాలయంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పిల్లలకు నీతివాక్యాలు బోధించడంతో పాటు చదవడం, క్యారంబోర్డు ఆడడం, పాటల పోటీలు నిర్వహించి విజేతలైన పిల్లలకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. ఈనెల 28నుంచి జూన్ 6వతేదీ వరకు ఉదయం 8గంటల నుంచి 11గంటలవరకు సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# పి4 సర్వే ద్వారా 43,021 బంగారు కుటుంబాలను గుర్తించాం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**
పి4 సర్వే ద్వారా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకాలను అన్వేషించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. సోమ వారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాపరిష్కారవేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉన్నత స్థాయి వ్యక్తులను గుర్తించి మార్గదర్శులుగా నమోదు చేయాలని




మండల తహశీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులకు కూడ మార్గదర్శి కుటుంబాలను స్ఫూర్తిగా తీసుకుని బంగారు కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు.
**బ్లడ్‌స్టోరేజ్ యూనిట్ ప్రారంభం:**
జిల్లాకేంద్రమైన నంద్యాల కెనాల్ కాంపౌండు లోని మైనర్‌ఇరిగేషన్ కార్యాలయంలో త్వరలో రక్తనిల్వకేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీలో రూ.1000 చెల్లిస్తే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని, 12వేలు చెల్లించచి వైస్‌ప్యాట్రాన్‌గా, 25వేలు చెల్లించి ప్యాట్రాన్‌గా ఉండే అవకాశం ఉంటుందన గనరు. వీరిలో కొందరికి ప్రెసిడెంట్, మరికొందరికి గవర్నరు ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. అప్కోస్‌కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది నియమించుకోవడానికి అధికారులు నేరుగా ఫైల్‌ను జిల్లా ఇంచార్జి మంత్రికి పంపుతున్నారని, అలా కాకుండ కలెక్టర్ నుంచి పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు, జాయింటు కలెక్టరు క్షేత్రస్థాయిలో తనిఖీలకు వెళ్లినపుడు ప్రజల నుంచి వివిధ రకాలు వినతులు అందజేస్తారని, వాటిని పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు.

# పొగాకు కొనుగోలు చేయండి

**: మే 15 నుండి 30 వ తేదీ వరకు గడువు**
**: పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్**

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు..పూర్తిగా పొగాకు పంటను మ15 నుండి 30 వ తారీఖు లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సిరి పొగాకుకు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఒర్వకల్లు లో



ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని వివిధ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# బల్లెకల్ గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఆది గుడిసి కృష్ణమ్మ.**
**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.**



**ఆదోని రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బల్లెకల్ గ్రామంలో శనివారం రోజున ఆది గుడిసి కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం బల్లెకల్ గ్రామంలో నిర్వహించడం జరిగిందని అయితే ఆ గ్రామంలో నీటి సమస్య డ్రైనేజ్ మరియు దాదాపు 150 కుటుంబాల కలిగిన వడ్డెర కాలనీకి నీటి సమస్య ఉందని నీటి సమస్యను పరిష్కరించాలని వైసీపీ ప్రభుత్వం లో అంత అభివృద్ధి చేశామని మాటలకే పరిమితమయ్యారే తప్ప గ్రామాల్లో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని గుడిసి కృష్ణమ్మన్నారు కూటం ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు

# శ్రేయమార్కెటింగ్ కంపెనీ కర్నూలు జిల్లాలో భారీ మోసం




**కల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో శ్రేయ మార్కెటింగ్ కంపెనీ గత ఐదు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా భారీ మోసానికి తెరలేపింది. వివరాల్లోకి వెళ్లితే కల్లూరు మండల గ్రామాల్లో గ్రామస్థుల నుండి అధిక వడ్డీకి ఆశచూపి డబ్బులు వసూలు చేసి కొంతకాలం డబ్లు చెల్లించి ఆ తరువాత చేతులు ఎత్తేసింది. తడకనపల్లె గ్రామంలో ఒక ఆర్మీ మహేష్ అనే వ్యక్తి నుండి అందరు జాయిన్ అయినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. మాఊరి వ్యక్తి గత అని చెప్పి వారికి నమ్మకం మీద చాల మంది చేరినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. ముఖ్యంగా శ్రేయమార్కెటింగ్ కంపెనీ వారు ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలుచేసినట్లు దాదాపు రూ.100 కోట్లు అధికవడ్డీ లక్షకు 12 శాతం అశచూపి వడ్డీతో ఆశచూపి గ్రామస్థుల నుండి వసూలు చేశారని గగ్గోలు పెడుతున్నారు. కొంత మంది ప్రజలు ఇంట్లోవున్న సొమ్మును, తాళిబొట్లు తాకట్టుపెట్టి లక్షల్లో వెచ్చించినట్లు చెబుతున్నారు. తిని తినక పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బును వెచ్చించి మోసపోయినట్లు బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కాకుండ చుట్టు పక్కల గ్రామాల బంధువులను, స్నేహితులను చేర్పించి మోసపోయామని వాతపోతున్నారు. మొదట కొంత కొంత ఇచ్చి ఆశచూపించి తరువాత భారీ మొత్తంలోవసూలు చేసి ఎన్నికలకు ముందే చేతులేసిందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈవిషయాన్ని పోలీసుల దృష్టికి కూడ తీసుకుపోలేదన్నట్లు తెలుస్తోంది అమాయకులను టార్గెట్‌చేసి మోసం చేసే ఇలాంటి కంపెనీలను నమ్మిమోసపోవద్దని గ్రామస్థులు మొరపెట్టుకుంటున్నారు. పోలీసులు శ్రేయమార్కెంటింగ్ కంపెనీ వారిని పట్టుకొని మా డబ్బు మాకు తిరిగి ఇప్పించాల్సిందిగా కోరుకుంటున్నారు.

# క్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యం:ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్28,ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యం అని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేసారు.సోమవారంనాడు శ్రీశైలంలో చంద్రవతి కల్యాణ మండపంలో దేవస్థానం భద్రత సిబ్బందికి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమంను ప్రారంభించడం జరిగింది.నంద్యాల జిఇల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా,మరియు ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజినాయక్ ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ వారు సిబ్బందికి ఆలయ భద్రత పట్ల అవగాహన కలించే విధంగా శిక్షణను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా స్థానిక సిఐ ప్రసాదరావు,రిజర్వ ఇన్స్‌పేక్టర్ మంజునాద్ తదితర పోలీస్ సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమంలో భద్రత చర్యలకు సంబందించిన అంశాలను సిబ్బందికి తెలియజేసారు.ఈ సందర్భంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదే విధంగా భద్రత చర్యలతోపాటు క్షేత్ర పవిత్రను కూడా కాపాడే విధంగా విధులను నిర్వర్తించాలని అన్నారు.టోల్‌గేట్ వద్ద తనీఖీలు నిర్వహించేటప్పుడు ఎంతో పకడ్బందిగా చేపట్టాలన్నారు.గ్రామోత్సవం,ప్రభోత్సవం,రథోత్సవాల సమయంలో ఎటువంటి అవాంచీనీయ సంఘటనలు జరుగకుండా ప్రణాళికబద్దంగా తగు జాగ్రత్తలు వహించాలన్నారు.భద్రత సిబ్బంది అందరూ కూడా క్రమశిక్షణతో మెలాగాలన్నారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కె.అయ్యన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణను హత్యచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**- లక్ష్మీనారాయణ మరణం కాంగ్రెస్‌పార్టీకి తీరనిలోటు**



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి లక్ష్మీనారాయణను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బనగానపల్లె కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ గుంతకల్ నుంచి ఆలూరుకు వెళ్తున్న లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న కారును టిప్పర్‌తో ఢీకొట్టి దారుణంగా వేటకొడవళ్లతో నరికి హతమార్చడం హేయమైన చర్య అన్నారు. ఒక దళితుడైన చిప్పగిరి లక్ష్మీనారాయణ ఎదుగుదలను చూసి ఓర్వలేక హత్యచేశారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయన్నారు. లక్ష్మీనారాయణను హత్యచేసిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని డిమాండు చేశారు. లక్ష్మీనారాయణ మృతి పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల మృతుడి కుటుంబ సభ్యులతో చరవాణిలో మాట్లాడి కుటుంబసభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారని బాలుయాదవ్ అన్నారు.

# బకాయి వేతనాల చెల్లింపునకు కృషిచేస్తాం

**- నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
నగర పాలక సంస్థలో పనిచేస్తున్న 24 మంది పారిశుద్ధ్య కార్మికుల ఆరు నెలల వేతనాలు మూడేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని మంజూరు చేయండి అంటూ కెఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు వైవి రమణ, ఎంవి నారాయణల విజ్ఞాపనకు స్పందించి కమిషనర్ ఎస్ రవీంద్రబాబు వేతనాల చెల్లింపుకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో కెఎంసిడబ్ల్యుయు నాయకులు కార్మికులను కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాగ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీ దారులకు హామి ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని రిచ్మండ్ హోమ్స్ నందు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని, చిన్నారుల కోసం ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పివి రామరాజు విన్నవించారు. స్టాంటన్ పురం నందు రహదారిని అక్రమించి బోరు, కట్టెల పొయ్యి పెట్టి మురుగునీరు, మురుగుకాల్వలో వెల్లకుండా అడ్డంకిగా పెట్టారని స్థానికులు మరియమ్మ ఫిర్యాదు చేశారు.ఈకార్యక్రమంఒ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటిప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్, జిల్లా కార్యదర్శి ఫిరోజ్‌తో భేటి అయిన పార్టీ పరిశీలకులు




**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్)నందు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు ఎన్ఎండి. ఫరూక్, నంద్యా జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్ఎండి. ఫరూక్, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్‌లతో నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పోతురాజురవికుమార్ సోమవారం భేటీ అయ్యారు. అనంతరం పార్టీ కార్యకలాపాల గురించి ఇరువురితో చర్చించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన కెఎస్ఎస్(కుటుంబసాధికార సారధులు)తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరు కెఎస్ఎస్ సభ్యులుగా ఉండాలన్నారు. క్లస్టర్ యూనిట్, బూత్ కమిటీలో ఏదో ఒక దానికి కన్వీనర్‌గా ఉండాలన్నారు. ఉదాహరణకు తాను తన నియోజకవర్గంలో ఒక కెఎస్ఎస్ సభ్యుడిగా పార్టీకి మెజార్టీ సాధిస్తేనే ఎన్నికల్లో పోటీకి అర్హుడను అవుతానని తెలిపారు. పురుషులతోసమానంగా మహిళల నాయకత్వం పెరగాలని చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. కెఎస్ఎస్‌లుగా వారికి కేటాయించిన 60మంది బాగోగులను కెఎస్ఎస్ సభ్యులు పట్టించుకోవాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ప్యాపిలి వాసి మృతి



**ప్యాపిలి ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్యాపిలి పట్టణానికి చెందిన హుసేనాపురం వెంకటేష్ (50) మృతి చెందారు. ప్యాపిలి పట్టణానికి చెందిన హుస్సేనాపురం వెంకటేష్ (50), డ్రైవర్ సూరి ఇద్దరు కలిసి మామిడి కాయల లోడుతో బొలేరోలో హైదరాబాద్ మార్కెట్ కు వెళ్ళుతుండగా రింగ్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగిందని వివరించారు. ఈ ప్రమాదంలో వెంకటేష్ మృతి చెందగా సూరికి స్వల్ప గాయాలు అయినట్లు పేర్కొన్నారు.మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు...

# తెలుగుదేశం పార్టీలో తాను చేసిన శ్రమకు గుర్తింపు వచ్చింది



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీలో తాను చేసిన శ్రమను గుర్తించి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు కర్నూలు జిల్లా మార్కెంటింగ్ సొసైటి చైర్మన్ తనకు అవకాశం కల్పించడం సంతోషాన్ని ఇచ్చిందని ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌రావు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జిల్లా టిడిపి కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లాస్థాయి చైర్మన్ పదవి అప్పగించిన పార్టీ అధినేత నమ్మకాన్ని వమ్ముచేయకుండా నాయొక్క విధులను నిర్వహిస్తానని నాయొక్క నియమకానికి సహకరించి పార్టీకి చెందిన మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు, శాసన సభ్యులకు, పార్టీ రాష్ట్ర మరియు జిల్లాస్థాయి టిడిపి పెద్దలందరికి మనస్ఫూర్తిగా అలాగే కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుదాఘాతంలో కేబుల్ ఆపరేటర్ మృతి

**- లైన్‌మెన్ నిర్లక్ష్యంతో కుటుంబపెద్దను కోల్పోయిన భార్యాపిల్లలు**



**రుద్రవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరం లోని బేస్తకాలనీకి చెందిన కేబుల్ ఆపరేటర్ జనార్దన్ (42)విద్యుదాఘాతంలో సోమ వారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాలమేరకు జనార్దన్ 29సంవత్సరాల నుంచి గ్రామంలో కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అమ్మవారిశాల నాలుగురోడ్లకూడలి నుంచి బేస్తకాలనీ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్ తీగెలు క్రిందకు వేలాడుతూ ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ తీగలను సరిచేసేందుకు సంబంధిత లైన్‌మెన్, కేబుల్ ఆపరేటర్ జనార్దన్ సాయంతో విద్యుత్‌తీగెలను సరిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై స్థంభంపై నుంచి క్రిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం రుద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం 108 వాహనంలో నంద్యాలకు తరలిస్తుండగా మార్గంలో జనార్దన్ మృతిచెందారు. మృతుడికి భార్య విజయలక్ష్మి,ప్రశాంత్, నిఖిల్ అనే ఇద్దరు కుమారులున్నారు. విద్యుత్ సిబ్బంది పనులు చేసే సమయంలో ఎల్‌సి తీసుకోకుండ పనులు చేయడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్‌మెన్ ఉండి ఇతరులతో పనులు చేయించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంతో ఇలాంటి పనులు చేస్తున్న విద్యుత్ సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనపై విద్యుత్ ఎడిఎ రవికాంత్ చౌదరి స్పందిస్తూ రెండు రోజుల క్రితమే పనులు చేసే సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని హెచ్చరించామన్నారు. మృతుడి వివరాలు సేకరించడంతో పాటు సంబంధిత లైన్‌మెన్‌పై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు రవికాంత్ చౌదరి తెలిపారు.

# సంఘటనాస్థలాన్ని పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పి



**ఆలూరు, రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
ఆలూరు నియోకజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి, ఎంఆర్‌పిఎస్ రాయలసీమ అధ్యక్షులు లక్ష్మీనారాయణ(60) ఆదివారం దారుణ హత్యకు గురయ్యారు. ఈ మేరకు సోమవారం హత్యజరిగిన ప్రాంతాన్ని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ పరిశీలించారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి స్వగ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరికి కారులో వస్తుండగా గుంతకల్లు పట్టణశివారులోని చిప్పగిరి రైల్వేబ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్ద గుర్తుతెలియని దుండగులు ఎపి03వై1899 నెంబరుగల టిప్పర్‌తో కారును ఢీకొట్టి లక్ష్మీనారాయణను హత్య చేశారు. జిల్లా ఎస్‌పి ఘటనాస్థలాన్ని పరిశీలించి హత్యకు కారణాలు తెలుసుకున్నారు. ఎస్‌పి వెంట ఆదోని వన్‌టౌన్ సిఐ శ్రీరామ్, ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, చిప్పగిఇరి ఎస్ఐ సతీష్, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ ఉన్నారు.

# న్యాయం కోసం నిరీక్షణ!

**నంద్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**
న్యాయం కోసం నిరీక్షిస్తున్న ఓ సామాన్య ఆర్యవైశ్యునికి నంద్యాలలోనే న్యాయంజరిగేనా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. రాబందుల రెక్కల మాటున నలిగిపోతున్న వెంకటేష్‌బాబుకు న్యాయం జరుగుతుందా లేదా అన్నది నంద్యాలలో చర్చినీయాంశంగా మారింది. రెండురోజులుగా నంద్యాల రెండవపట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో హైడ్రామా కొనసాగుతున్నది. సామన్య ఆర్యవైశ్యుడు వెంకటేష్‌బాబుకు ఒక టిడిపి నాయకులు, మీడియాపెద్ద, ఒక ఆర్యవైశ్యనాయకుడికి మధ్య జరుగుతున్న హైడ్రామా నంద్యాల పట్టణంలో ఆసక్తికరంగా మారింది. అన్యాయంగా అక్రమంగా పోలీసు అధికారులను రాజకీయ ఒత్తిళ్లకు గురిచేసి ధనబలం చూసుకుని విర్రవీగుతున్న పట్టణంలోని ఒక టిడిపి నాయకుడు సామాన్య ఆర్యవైశ్యుడు వెంకటేష్‌బాబును వేధిస్తున్న తీరును నంద్యాల ప్రజలు గమనిస్తున్నారు. పోలీసులు తనకు న్యాయం చేస్తారని హామీ ఇచ్చినా కూడ లోలోపల వారి ధనబలం, రాజకీయబలంతో తనకు న్యాయం జరిగేనా అని వెంకటేష్‌బాబు ఆవేదన చెందుతున్నారు. వారు చేస్తున్న అక్రమ భూదందాలను అన్యాయాలను కరపత్రాల ద్వారా ఒక వారం క్రితం నుంచి నంద్యాల పట్టణంలో హల్చల్ చేస్తూ ఉండటంతో. ఆ అనుమానంతోనే గత మూడురోజుల క్రితం బాబుపై వారే దాడిచేసి, తిరిగి అతనిపైనే అన్యాయంగా అక్రమ కేసులు బనాయించేలా పోలీసులపై ఒత్తిడి చేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. గతంలో వెంకటేష్‌బాబుపై పలుమార్లు సదరునాయకుని అనుచరులు దాడి జరిపిన సంగతి నంద్యాల పట్టణప్రజలకు విదితమే. అయితే అంగ, అర్ధబలం ఉన్న ఆ నాయకులను ఢీకొనే స్తోమతలేక వెంకటేష్‌బాబుపై వారిదే పైచేయిగా ఉంటూ వస్తుంది. ఆర్థిక రాజకీయ, మీడియాబలం, కులబలం, అనేకరకాలుగా బలం ఉన్న వారిపై నేను దాడి ఎలాచేయగలనని మీడియా ముందు వెంకటేష్ వాపోయారు. నిజాయితీ నిబద్ధతగల పోలీస్‌బాస్ నంద్యాలజిల్లా ప్రశాంతవాతావరణంలో ఉండేలా పోలీసులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్, కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తూ అనుమానితులను గుర్తించి దాడులు చేస్తున్న వారిపై దృష్టిపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎన్ఎండి.ఫరూక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రశాంత వాతావరణంలో నివసిస్తున్న నంద్యాల ప్రజలు ఇలాంటి నాయకుల ద్వారా పార్టీ ప్రతిష్టకు భంగం కలగడమే కాకుండ పట్టణ ప్రజలు ఇలాంటి చర్యలను తీవ్రంగా వ్యతిరేస్తుండటం గమనార్హం. మున్సిపల్ ఎన్నికల్లో సదరు నాయకుడు 12వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన విషయం అందిరికీ తెలిసిందే. అయితే 2024 కూటమి ఎన్నికల్లో ముందు కూటమిపార్టీతో జతకట్టి ఎన్ఎండి.ఫరూక్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తమకు ఎదురులేదంటూ టిడిపిలో సీనియర్లను లెక్కచేయకుండ పట్టణంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చెడ్డపేరు తెస్తున్న ఇలాంటి వారిపై మంత్రి ఫరూక్ ఒక కన్నువేసి పార్టీప్రతిష్టకు భంగం వాటిల్లకుండ చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరునాయకుడికి గన్‌మెన్ కావాలనే దుర్బుద్ధితో ఈ హైడ్రామా నడపుపుతున్నట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం గన్‌మెన్ కావాలనే ఉద్దేశంతో ఇలాంటిచర్యలకు పాల్పడుతున్న వారిపై పోలీస్‌బాస్ దృష్టిపెట్టి, విచారించి తగు నిర్ణయం తీసుకోవాలని మేధావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# లక్ష్మీనారాయణ మృతి బాధాకరం

**- ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
ఆలూరు కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి లక్ష్మీనారాయణ హత్యకు గురికావడం బాధాకరమని ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరిలో లక్ష్మీనారాయణ మృతదేహానికి ఆయన నివాళులర్పించారు. ఒకే మండలంలో కలిసి పనిచేశామని గతజ్ఞాపకాలను ఎంఎల్ఏ గుర్తు చేసుకున్నారు. అలాగే మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎంఎల్‌సి సుధాకర్‌బాబు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్, డివిజన్ నాయకులు ఎల్లప్ప, కత్తిరామాంజనేయులు, సీనియర్ నాయకులు తిరుపాల్, సుభాష్, రమేష్, చిక్కం జానకయ్య, దండు వీరయ్యలు మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఖాజా హుస్సేన్ మృతి బాధాకరం

**- బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లె, ఏప్రిల్28, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడ కాలనీకి చెందిన హమాలీ ఖాజా హుస్సేన్(75) (ఖాజీవాడ మసీదు మౌజన్) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఖాజా హుస్సేన్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీశైల మల్లన్న దర్శించుకున్న న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏ ప్రిల్28,ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ సతిసమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ముందుగా వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఈఓ యం.శ్రీనివాస రావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు శ్రీస్వామి వారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.



# నేడే డైల్ యువర్ డి.యం.

**నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:**
ఈ నెల 29న ఉదయం 11 గంటల నుండిఇ 12 గంటల వరకు నందికొట్కూరు ఆర్టీసి డిపో మేనేజర్ నాగరాజుతో డైల్ యువర్ డి.యం. కార్యక్రమం నిఇర్వహించ బడుతుందని ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు మరియు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ అభివృద్ధికి, ప్రయాణికుల కొరకు తీసుకోవలసిన వసతులపై,బస్సుల సమయపాలనపై మీ అమూల్యమైన సలహాలు,సూచనలను డిపో మేనేజర్‌కు తెలియజేయవచ్చునని తెలిపారు. సంప్రధించాల్సిన డిపో మేనేజర్ పోన్ నెంబర్. 9959225799 డైల్ చేయాలని తెలిపారు.